**చీకటి మాటున చేతులు తడిమే శిఖండిగాళ్ళూ, అఖండులయిన అమ్మాయిలుంటారు జాగ్రత్త!**

రామం బస్సు ఎక్కిన పావుగంటనుంచి దేశాన్ని, ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోస్తున్నాడు. ప్రజల్లో మోరల్ వేల్యూస్ తగిపోయేయన్నాడు – ఆలోచనా రహితంగా ప్రవర్తిస్తున్నారన్నాడు. ఉద్యోగుల్లో డిసిప్లిన్ ముందే లేదన్నాడు–వుంటే ఈపాటికి బస్సు బయలుదేరాల్సిందన్నాడు. పక్కనున్న పాసింజర్‌కి ఇవన్నీ వినక తప్పటం లేదు.

ఇంకా చాలా....చాలా అనేసునేమోకాని కండక్టర్ వచ్చి "టిక్కెట్" అనడంతో వూరుకున్నాడు.

రామంకి పాతికేళ్ళు అమలాపురంలో చాలా కాలంగా బి.ఏ. వెలగబెడుతున్నాడు. బెల్‌బాటమ్‌లోంచి- సిగరెట్‌పాకెట్, అగ్గిపెట్టె, ఆ తర్వాత నోట్లు తీసి, నోట్లుమాత్రం కండకర్ చేతిలో పెట్టి "అమలాపురం" అన్నాడు.

కండక్టర్ యిచ్చిన టిక్కెట్టు అందుకుని .... పొద్దున్న గుండు కొట్టించుకుని తిరుమలలో కొన్న దేవానంద్ క్యాప్ సర్దుకొని సీట్లో కర్చీఫ్ వేసుకుని కూర్చున్నాడు.

తిరుపతి నుంచి అమలాపురం వెళ్ళే ఆ డీలక్సు బస్ బయల్దేరడనికి వోసారి అరిచింది ఓ మనిషి గబగబా బస్సెక్కి రామం ముందున్న సీటుమీద కూర్చోబోయాడు.

"అది ఆడవాళ్ళ సీటూ...." అన్నాడు రామం. అతగాడు వెళ్ళి మరో సీటులో కూర్చున్నాడు.

"చెప్పేనుకదా! కామన్ సెన్సుకూడా లేదండి- లేకుంటే ఆడవాళ్ళ సీట్లో కూర్చోటం ఏమిటీ?.... వాట్ డు యూ సే" అన్నాడు రామం.

ఆ పక్కనున్న మనిషికి ఇంగ్లీషు వచ్చో-రాదోకాని వూరుకుండిపోయాడు.

బస్సు కదలబోతోంది. ఇద్దరాడాళ్ళు– హడావిడిగా వచ్చి బస్సెక్కారు.

"లాస్టు మినిట్‌లో వస్తారు. చెప్పేనుగా...." అనబోయిన రామం ఆగిపోయాడు.

ఆ యెక్కిన ఆడాళ్ళలో ఒకామె ముసలామె. మరొకామె పడుచావిడ. కంగారుగా బస్సెక్కిన పడుచావిడ పమిట స్థానం తప్పింది, అదే రామంమాట నిలేసింది. వాళ్ళిద్దరు వచ్చి రామం ముందున్న లేడీస్ సీట్లో కూర్చున్నారు. బస్సు బయల్దేరుతోంది. ఆ ఆడాళ్ళని బస్సెక్కించటాని కొచ్చినాయన కాబోలు. "వెళ్ళగానే లెటర్ రాయండీ" అంటున్నాడు.

బస్సు తిరుపతి బస్ డిపోవదిలింది. చల్లటిగాలి బస్‌లో కొచ్చింది. ముందు సీట్లో ఆవిడ గుంటూరుకి రెండు టిక్కెట్లు తీసుకుంది.

"ఓహో గుంటూరన్నమాట" అనుకున్నాడు రామం. సీటు మీద ముందుకి కూర్చుని ఆమెకేసి చూస్తూ.

ఆమెకో ముప్ఫయ్యేళ్ళుంటాయి. ఎర్రగా.... లావుగా వుందామె. ఫుల్ వాయిల్ చీర- మెళ్ళో నానుతాడు - చేతికో రెండు బంగారు గాజులు.... వివాహిత. వెనకనుంచి ఆమెను చాలాసేపు చూసి సీటుకి చేరబడి కూర్చున్నాడు.

మళ్ళా పక్కనున్న పాసింజర్‌తో దేశ, రాజకీయ.... సాంఘిక, ఆర్థిక విషయాలు ఊదరగొట్టి మాట్లాడటం మొదలెట్టాడు.

బస్సు నెల్లూరొచ్చింది. పక్కనున్న శ్రోత భారంగా నిట్టూర్చి బస్సుదిగి వెనక్కితిరిగి చూడకుండా పారిపోయాడు. ఇహ ఆ సీట్లో రామం తప్పించి మరెవరూ లేరు.

బస్సు కాఫీ హోటల్‌ముందు ఆగింది. చాలామంది దిగి కాఫీ కెళ్ళారు. రామం కూడా కాఫీతాగి తిరిగొచ్చే ముందు- ముందున్న ముసలామె కాలు తొక్కేసి.... దణ్ణం పెట్టేసి యెంతో నొచ్చుకుని....ఆ ముసలామె చేత "ఫరవాలేద"నిపించుకుని. ఆమెకేసి ఓసారి చూసొచ్చి మరీ కూర్చున్నాడు.

తెనాలిలో మీల్సు హాల్టు యిచ్చేడు డ్రైవర్. రామం బస్సుదిగుతూ "మీకేమైనా కావాలండీ. భోంచేస్తారా?" అడిగేడు ఆమెను.


"వద్దండి" అందామె.

"అమ్మమ్మగారూ మీకేమైనా పళ్ళు.... అవీ...." అడిగేడు.

"మా నాయనే! అంత మాటన్నావు. అదే చాలు నాయనా! వద్దులే" అంది ముసలామె.


రామం భోంచేసి నాలుగు అరటిపళ్ళు కొని తెచ్చి ముసలామె చేతిలో పెట్టి "తినాల్సిందే" అన్నాడు.

మొహమాటపడినా ముసలామెకు తీసుకోక తప్పలేదు. రెండు పళ్ళు తను తీసు



కుని రెండు ఆమెకిచ్చింది. రామం వచ్చి కూర్చున్నాడు.

నైట్ ఎక్స్‌ప్రెస్ కావటంవల్ల తెనాలి దాటిన తర్వాత లైటార్పి స్పీడు పెంచేడు. బస్సులో చిమ్మ చీకటి.... ముందు సీట్లోంచి మల్లెపూల వాసనా.... ఆ చీకటి కోసం కాచుకున్న రామం సీటు ముందుకి కూర్చుని.... కాలు సీటుకింద నుంచీ పోనిచ్చి ఆమె కాళ్ళకు తగిలించేడు. ఆమె వులిక్కిపడి వెనక్కి చూసి కాళ్లు దూరంగా తీసుకుంది.



# చీకట్లో శిఖండి

ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ

పదకొండు దాటింది టైము—

బస్సులో అందరూ జోగుతున్నారు. ముందుసీట్లోముసలామె ముడుచుకుని సీటు మీద పడుకుంది. అప్పటికో ఆరుసార్లు ఆమెకు కాళ్ళు తగిలించగలిగేడు రామం.

ఆమె చిరాగ్గా కాళ్ళను వెనక్కి తీసుకుంటోంది. సీరియస్‌గా వెనక్కి తిరిగి చూసి. కాళ్లురెండూ ముడుచుకుని సీట్లో పెట్టుకుని కూర్చుందామె.

ఆమె సీరియస్‌గా చూడగానే వెర్రిగా.. నవ్వేడు. ఆమె కాళ్ళు సీటుమీద పెట్టుకుని కూర్చోడంతో, ముడుచుకుని కూర్చున్న ముసలి అత్తగారికి చోటు చాలలేదు.

"కాళ్ళు కిందపెట్టి కూచోలేవూ?" సాగదీసి కసిరింది. ఆమెకు కాళ్ళు కిందపెట్టి కూర్చోక తప్పలేదు.

ఆ విషయం గమనించని రామం ఆమె నుంచి వచ్చిన రెస్పాన్సు అనుకున్నాడు. మళ్ళీ ప్రారంభించేడు.

ఆమెకు వళ్ళు కంపరమెత్తుతోంది. వెనక్కి తిరిగి సాచి లెంపకాయ కొట్టాలని వుందామెకు. కానీ.... అందరి కళ్ళూ ఆమెకేసి తిరుగుతాయి.. అల్లరి.. అందుకే ఏంచేయాలాని ఆలొచిస్తోంది పోనీ అత్తగారితో చెబితే —

అమ్మో! అసలే ఆవిడ చాదస్తం మనిషి. నన్ను అనుమానించినా అనుమానిస్తుంది.... లేకుంటే.... బస్సు అంతా వినేంత గలభా చేస్తుంది. తలెత్తుకోలేము. అదీకాక యింటికెళ్ళిన తర్వాత ఆయనతో చెప్పిందంటే.... ఆయన మరీ చాదస్తం మనిషి. ఏవో కొంపలంటుకునే వుంటాయని అనుమానిస్తారు. క్రితంసారి బజారు నుంచి ఇంటికి రాగానే "ఏవండీ! ఎవడో ఇంటివరకు వచ్చేడు. బజారులో కూడా వెనకాలే తిరిగేడని చెబితే-" "వాడు వెనకాలే వస్తున్నట్లు, వెంట పడినట్టు నీకెలా తెల్సు? అంటే నువ్వు వెనక్కి వెనక్కి తిరిగి వాడ్ని చూస్తూ వచ్చేవన్న మాట" అంటూ ఎదురు ప్రశ్నించేరాయన. ఆలోచిస్తూనే వుందామె.

రామం చేయి ఆమె మల్లెపూలను సవరిస్తోంది. ఆమె టక్కున వెనక్కి తిరిగింది. చెవిదగ్గరగా వంగి "మీరు చాలా అందంగా వున్నారు" అన్నాడు.

ఆమె చుట్టూ చూసింది. అంతా గాఢ నిద్రలో వున్నారు. చీకటి.... బస్సురొద.

"సరిగ్గా కూర్చో.... లేకుంటే అల్లరి పెడతాను" అందామె నెమ్మదిగా.... భయంగా అత్తగారికేసి చూస్తూ.

రామం నవ్వుకున్నాడు. చేతిని బుగ్గల మిదకి పోనివ్వబోయాడు.

ఎదురుగా బస్సు వస్తోంది. ఆ బస్సు కాంతి ఈ సీట్లుమీద పడుతోంది. చేతులు వెనక్కి వేసుకున్నాడు.

మళ్ళా చీకటి.

సీటువారనుంచి చేయి పోనిచ్చి ఆమె బుజాన్ని వేళ్ళతో గీశాడు.

పక్కకు జరిగిందామె.

"అబ్బా—సరిగా కూర్చోవే!" సణిగింది అత్తగారు. ఆమె మళ్ళీ పక్కకు జరగక తప్పలేదు. ఆమె చేతికందటంతో రామం రెచ్చిపోయేడు. బెట్టు చేస్తోందనుకుని భుజాలమీంచి చేతులు ముందుకు పోనివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఆమె రెసిస్ట్ చేస్తోంది. చేయి రావడానికి వీల్లేకుండా చేర్లగిలపడే సీటుకి బస్సు బాడీకి మధ్యనుండే స్థలం ఆమె తన నడుముతో అదిమిపెట్టి కూర్చుంది.

ఆమె నడుంమీద వేలుతో రాస్తున్నాడు. ఆమెకు తప్పుకోక తప్పలేదు. మళ్ళా చేతులగోల.... గుంటూరు రాగానే ఆమె నిట్టూర్చి లేచింది.

అంతవరకు ఆమె వంటిని - లేదా కాలిని తాకుతూ ఆనందపడుతూనే వున్నాడు రామం.

వాళ్ళతోపాటు బస్సుదిగి "అమ్మమ్మ గారూ! ఆ పెట్టె ఇటివ్వండి.. రిక్షా ఎక్కడకు మాట్లాడాలో చెప్పండి నేను మాట్లాడి ఎక్కిస్తాను" అన్నాడు పెట్టె అందుకుని.

# సంకెళ్ళు

కటకటాల వెనకనుండి
ఖైదీ మెల్లగా వచ్చాడు
నా ఎదురుగా నిల్చాడు
ఇనుప సంకెళ్ళ బరువు చేతులతో,
స్వేచ్ఛాయుతమైన నా చేతులవంక
ఎగాదిగా చూచి విసుక్కున్నాడు,
కాసేపు నా కంటిలో రేగిన తుపానుతో
మూగబాసలో మాటాడాడు,
నిశ్శబ్దంగా తిరిగి వెళ్ళిపోయాడు
అంతే....
అపుడే నా అణువణువున
భయంకరమైన
నీలి నీడలు ఆవరించసాగాయి,
సూర్యుడు నా కనురెప్పల వెనుక
ఉరి తీయబడుతున్నాడు.

ఆంగ్లమూలం :
కి. శే. ఖుస్రూగుల్ సుర్కి
తెనుగుసేత :
ఇటిక్యాల మాణయ్య

(ఇరాన్‌షాకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీసినందుకు, కమ్యూనిస్టు భావాలు కలవాడని 1975 వ సంవత్సరంలో ఖుస్రూగుల్ సుర్కిని ఉరి తీయించారు.)

---

ఆమె తీక్షణంగా చూసింది. రామం నవ్వేడు.

"నీకెందుకు నాయనా! శ్రమా" అంది ముసలామె.

"మీబోటి పెద్దవాళ్ళకు సేవ చేయడం శ్రమ ఏముంది?" అతి వినయంగా జవాబిచ్చేడు రామం.

ముసలామె అడ్రసు చెప్పబోయింది.

"ఎందుకూ!.... ఆయనను ఇబ్బంది పెట్టడం. మీ అబ్బాయిగారు వస్తాన్నారుగా. కాస్సేపు వుండండి" అందామె చిరాకుగా.

రామం తోకముడిచి బస్సులోకొచ్చి కూర్చున్నాడు. అయినా....చూపు అటే వుంది. వాళ్ళిద్దరు సామాను తీసుకుని వెళ్ళిపోయారు. "అడ్రసు చెప్పటం యిష్టంలేదన్నమాట" అనుకున్నాడు.

సరిగ్గా అప్పుడే చూశాడు. ముందు సీట్లో ఒకామె కూర్చునుంది. రెండేళ్ళ పిల్లాడ్ని పక్కన పడుకోపెట్టింది.

ఆమెకు ఇరవై ఏళ్ళుంటాయి. పల్లెటూరి మనిషని దుస్తులబట్టి చెప్పవచ్చు. నలుపైనా కళగావున్న ముఖం, ఆరోగ్యవంతమైన వళ్ళు. నిండుగా వుంది. పక్కనున్న చంటిపిల్లాడికి అప్పటివరకూ పాలిచ్చిందేమో- పవిటింకా సర్దుకోలేదు. కళ్ళతోనే ఆమెను తాగేసి 'రామం! జర్నీ బోరు లేదురా!' అనుకున్నాడు.

బస్సు గుంటూరొదిలింది. డ్రైవరు లైటార్పి స్పీడు పెంచేడు. రామం సీటు ముందుకు జరిగి ఆమెకు కాలు తాకించేడు. ఆమె వొక్కసారి వెనక్కితిరిగి చూసింది కాని- కాళ్ల దూరంగా తీసుకోలేదు.

"ఈమె రెస్పాన్సు బాగుంది" అనుకుంటూ మరి కొంచెం జరిగి కాలుమీద బొటనవేలితో రాసేడు.

ఆమె కదలలేదు. దాంతో రామంలో ఉత్సాహం పెల్లుబికింది.

సీటుపక్కనుంచి చేతిని పోనిచ్చి భుజం మీద తడిమేడు.

ఆమె వెనక్కి తిరిగింది. రామం నవ్వేడు.

"ఏం టాపనీ!" అందామె సన్నగా.

మరోసారి నవ్వి, చేయి వెనక్కి తీసుకున్నాడు.

మరో అరగంట తర్వాత....మళ్ళీ ప్రారంభించేడు.

కాలు తగిలించేడు కదలలేదు.

కాలివేలితో రాసేడు చీలమండలమీద. ఆమె మందలించలేదు. సీటు పక్కనుంచి చేతిని పోనిచ్చి ఆమె భుజాన్ని తడిమేడు. ఆమె కాదనలేదు.... రెచ్చిపోయేడు.

చేతిని గుండెల మీదకు పోనివ్వబోతుంటే ఆమె ఆ చేతిని పట్టుకుంది. కంగారుగా వెనక్కి తీసుకోబోయేడు. ఆమె వదలలేదు. అతని అరచేతిలో తన చేయి వేసి నిమరడం మొదలెట్టింది. రామంలో

M. A. English శ్రీ వెంకటేశ్వర/నాగార్జున/ఆంధ్ర యూనివర్సిటీలకు కరస్పాండెన్సు కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వబడును.

అప్లికేషన్లకు, ప్రాస్పెక్టసులకు రూ. 5/- పోస్టల్ ఆర్డర్ ఈ క్రింది అడ్రసుకు పంపండి.

'డైరెక్టర్'
స్కైలార్క్ అకాడమి,
గాంధీనగర్, విజయవాడ-520 003.

VANI PUBS



మనం మనస్ఫూర్తిగా నమ్మేవి, మనం మనస్ఫూర్తిగా కోరుకొనేవి.

—జూలియస్ సీజర్

* * *

ఒక నిజాయితీపరుని ఓటును కొనడానికి ప్రపంచంలో వున్న ద్రవ్యం సరిపోదు.

—సెయింట్ గ్రగోరి

* * *

ఇతరులు చేసే పొరపాట్లను చూసి జాగ్రత్తగా ఉండడం నేర్చుకోవాలి.

—సైరస్

* * *

కొన్ని సమయాలలో మాట్లాడకుండా ఉండటం కూడా సంభాషణలో ఒక విధమైన చాతుర్యం

—హేజలిట్

* * *

మోసం చేసేవారిని మోసగించడంలో రెండింతలు ఆనందం వుంది.

—లా ఫొంటేన్

* * *

ప్రజాస్వామ్యం అంటే సాధారణమైన ప్రజలకు అసాధారణ శక్తులు కలవని నిరూపించడానికి వీలుండే ప్రభుత్వం.

—హేరి ఎమర్సన్ ఫాస్‌డిక్

* * *

నీకు నచ్చేవిధంగా తినాలి. కాని, ఇతరులకు నచ్చే విధంగా దుస్తులు ధరించాలి.

—ఫ్రాంక్‌లిన్

* * *

దేశంలో ఉన్న ప్రతి మనిషి తప్పు చేస్తే ఎవరూ ఆ తప్పు చేయనట్లే.

—లా చౌసీ

సేకరణ :

పి. జయకుమారి, ఖమ్మం

గర్వం పెరిగింది. కాస్సేపున్న తర్వాత ఆమెచేతిలో చేతిని విదలించుకుని గుండెల మీదకు పోనివ్వబోయేడు. ఆమె పట్టు వద ల్లేదు. చేతిని నిమురుతోంది.

"కెవ్వు"మనే రామం కేకతో డ్రైవర్ షడన్ బ్రేక్ వేశాడు. బస్సులో లైట్లు వెలిగేయి.

చేతిని వెనక్కి లాక్కున్నాడు రామం. పిన్నీసు అరచేతిలో పూర్తిగా దిగబడి వుంది. రక్తం కారిపోతోంది. కోపంగా ఆమెకేసి చూశాడు.

ఆమె నవ్వింది.

"ఏమయిందండీ" కండక్టర్ వచ్చి అడిగేడు

రామంకి ఏం చెప్పాలో తెలియక.... బొటబొట కారుతున్న రక్తం తుడుచు కుంటూ "ఇది.... ఇదీ.. పిన్నీసుపెట్టి." అంటూ ఆమెను చూపించి 'కెవ్వు' మన్నాడు. కండక్టర్‌తోపాటు అందరూ చుట్టూ మూగేరు. ఆమెకేసి చూశారు.

"నేనేం చేయలేదయ్యా! ఆ మొగాడు నా గుండెలు అట్టుకోవాలని సరదాపడితే.. జాకెట్టు పిన్నీసు తీసి చేతిలో పెట్టేను.... అంతే" అందామె.

"పిన్నీసు పూర్తిగా దింపేశావు" అరిచేడు రామం. కండకరు- మిగతా వాళ్ళు విత్తరపోయి చూశారు.

"ఏంటే! ఏటయిందే!" అడిగేడు మరో సీటులోవున్న ఆమె భర్త.

"ఏటీ నేదయ్యా. గుంటూరులో ఎక్కిన కాడినుంచి సూస్తున్న. కాలు పాకుడం — వేలు పామడం. ఆఖరికి గుండెల మీదకు చేయివేయబోతే గుచ్చి వదిలేను. ఇహ ఆ చేతిని మరోసారి ఏ పరాయి ఆడదాని మీద వేయడు" అందామె.

రామం కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ పిన్నీసు బయటకు లాగేడు. రక్తం బొట బొటా కారుతోంది. కర్చీఫ్ అడ్డం పెట్టు కున్నాడు.

"ఏంటయ్యా! ఏం పని! బుద్ధిలేదూ?"

"అదేం పనయ్యా! అప్పచెల్లెళ్ళు లేరూ?"

"యధవని నాల్గు తన్నండి."

"ఆ ముఖం సూడరా!"


"తన్నండి గాడిదని"

ఇలా తలోరకంగా అంటూ చుట్టూ మూగేరు. అలాంటి అవకాశంకోసం కాచు కునే ఒకళ్ళిద్దరు చేయి ఎత్తబోయారు.

ఆమె భర్త అడ్డుకుని "సాల్లేండి. సేసిన పనికి సిచ్చ అయిందిగా" అన్నాడు.

అయినా జనానికి కోపం తగ్గలేదు.

"సాల్లేండి.... ఇప్పటికే ఏడుస్తు న్నాడు" అందామె.




## నిమ్మతొనలు

బతికినోడికన్నా పోయినోడే
మంచోడు
అదెలాగా? వాడెవడ్నీ ముంచడు.

—'మాధవీ సనారా'

జనం తిడుతూ- ఎవరి సీట్లలోకి వాళ్లు వెళ్ళేరు. బస్సు కదిలింది.

రామం తల దించుకుని కూర్చున్నాడు.

"ఇదిగో మన పిల్లాడికి పాలు కలిపే పంచదార సంచీలో వుందిగా. కాస్త ఆ గాయంమీద అద్దు. రక్తం కారుతోంది గామోలు" అన్నాడు భర్త.

ఆమె సంచీలోంచి పంచదార తీసి "ఇలా.... ఈ సీటోకి రా" అంది.

రామం తల అడ్డంగా వూపేడు.

"ఏం సిగ్గా? నాచేత పంచదార అద్దించు కోడానికి సిగ్గా! సీకట్లో యధవ పన్లు సేయ డానికి సిగ్గు లేదేం?"

రామం తల దించుకున్నాడు.

"నీ అప్పసెల్లెలులాంటి దాన్ని రా"

రామం లేచొచ్చి ఆమె సీట్లో కూర్చు న్నాడు.

ఆమె పంచదార అద్ది కర్చీఫ్‌తో గట్టిగా కట్టుకట్టి "ఇలాంటి పను ఎన్నడూ సేయకు. నీ అప్పగారే ముందు సీట్లో వుందనుకో- ఆమె గుండెల మీదకు సేతులు పోనివ్వ గలవా?" అడిగింది.

"పొరపాటయింది." గొణిగేడు రామం.

"సాల్నే! మా గొప్ప పనిచేశావు" అన్నాడామె భర్త.

"ఇందులో నా గొప్పతనం ఏముంది మావా! నీ గొప్పతనం - నన్ను నమ్మే మొగాడివి కనక ధైర్యంగా చేశాను. అలా కాకుంటే నేనూ ఏం చేయలేను...." అందామె.

రామం వంచిన తల పైకెత్తలేదు. ●